క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరినవారితో మంత్రి హరీశ్‌రావు

జహీరాబాద్: నియోజకవర్గంలోని ఆరెకటిక సమాజం ప్రతినిధులు బుధవారం ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మరోసారి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, నాయకులు గుండప్ప, విజయ్‌కుమార్, ఆరెకటిక సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు స్ఫూర్తితోనే శ్రమదానం

జహీరాబాద్ టౌన్: ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు స్ఫూర్తితోనే శ్రమదానం చేపట్టినట్టు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఢిల్లీ వసంత్ అన్నారు. రెండో రోజు శ్రమదానంలో భాగంగా పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో బుధవారం ఢిల్లీ వసంత్, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బరూర్ దత్తాత్రి, మాదినం శివప్రసాద్, తార్లపల్లి రమేష్, స్టీవెన్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



రెయిన్‌కోట్‌లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి

జిన్నారం(పటాన్‌చెరు): వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందితో పాటు ఇతర సిబ్బందికి బుధవారం రెయిన్ కోట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాల శుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ సంగారెడ్డి, ఆర్‌ఓ శ్రీధర్ పాల్గొన్నారు.

బాక్సింగ్ కిట్స్ అందజేత



బాక్సింగ్ కిట్స్ అందజేస్తున్న మొహియొద్దీన్

జహీరాబాద్ టౌన్: మండలంలోని అల్గోల్ బాలుర మైనార్టీ గురుకుల విద్యాలయం విద్యార్థులకు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహియొద్దీన్ బుధవారం బాక్సింగ్ కిట్స్ అందజేశారు. విద్యార్థులకు బాక్సింగ్‌లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కానీ..బాక్సింగ్ కిట్స్ మెటీరియల్ లేకపోవడంతో ప్రాక్టీస్ చేసేందుకు విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మొహియొద్దీన్ బాక్సింగ్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ జమీల్, పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, బీఆర్‌ఎస్ నాయకుడు ముర్తుజా పాల్గొన్నారు.

సంకల్పయాత్రను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న సంగారెడ్డిలో నిర్వహించనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రి, ఎంపీడీఓ, తహసీల్దార్, ఎస్‌టీఓ, సబ్‌రిజిస్టార్, వ్యవసాయ, మున్సిపల్ కార్యాలయాల్లో పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా కార్యదర్శులు ప్రకాష్, ప్రవీణ్, నాయకులు శివశంకర్ పాల్గొన్నారు.

నత్తనడకన మార్కెట్ పనులు

- నిధులున్నా ప్రయోజనం శూన్యం
- ఆరునెలలుగా ముందుకు సాగని పనులు
- నిరుపయోగంగా రైతుబజారు
- నోటీసులు అందజేసిన అధికారులు



పిల్లర్ల దశలో నిలిచిపోయిన మార్కెట్ నిర్మాణ పనులు

వట్‌పల్లి(అందోల్): జోగిపేట మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులకు ప్రభుత్వం రూ.2కోట్లు మంజూరు చేసింది. ఈ పనులను ఆర్థిక మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ శంకుస్థాపన చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్‌ఎల్‌ఏ కన్‌స్ట్రక్షన్స్ వారు గుంతలు తీసి పిల్లర్ల స్థాయిలో నిర్మాణాలు చేపట్టి వదిలేశారు. దీంతో ఆరు నెలలుగా పనులు ముందుకు సాగడం లేదు. సమీకృత మార్కెట్ నిర్మాణం పనుల్లో భాగంగా వెజ్, నాన్ వెజ్‌ల విక్రయాలకు సంబంధించి 48 షెడ్‌ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనుల్లో జాప్యం

ఏడాది కాలంలో పనులు పూర్తి చేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు నిలిచిపోవడంతో వెజ్, నాన్‌వెజ్ అమ్మకాలు పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న రోడ్లపై విక్రయాలు జరుగుతున్నాయి. వ్యాపారులకు మార్కెట్ నిర్మాణం చేయించాలన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మంత్రి హరీశ్‌రావు ద్వారా నిధులను మంజూరు చేయించారు. కానీ.. పనులు ముందుకు సాగకపోవడంతో ఎమ్మెల్యే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దీంతో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి తెస్తున్నారు.

వినియోగానికి నోచుకోని రైతుబజార్

కూరగాయల విక్రయాలను జరపుకునేందుకు వీలుగా జోగిపేటలోని ప్రభుత్వ ఆస్పత్రి పక్కన నాలుగేళ్ల క్రితం రైతు బజార్‌ను నిర్మించారు. అప్పటి నుంచి అందులో క్రయ, విక్రయాలు జరగలేదు. ఇందులో 15 దుకాణాల సముదాయాన్ని, 120 వరకు షెడ్‌లను నిర్మించారు. కూరగాయల విక్రయదారులు రైతు బజార్‌లో విక్రయాలు జరపేందుకు కూడా ముందుకు రావడంలేదు. ప్రభుత్వం స్పందించి సమీకృత మార్కెట్ నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

> **నోటీసులు అందజేశాం**
>
> మార్కెట్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తుండడంతో నోటీసులు జారీ చేశాం. ఆరునెలల క్రితం రూ.2 కోట్లతో పనులను ప్రారంభించాం. కానీ.. సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే వదిలేయడంతో మరో కాంట్రాక్టర్ చేత పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటాం.
>
> – కృష్ణమోహన్, డిప్యూటీ ఈఈ, పబ్లిక్ హెల్త్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రజక సంఘం నాయకులు

నారాయణఖేడ్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సమగ్రశిక్ష అభియాన్, కస్తూర్బా విద్యాలయాలు, యూఆర్‌ఎస్‌లను విద్యాశాఖలో విలీనం చేసి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ బుధవారం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు, గ్రూపు ఇన్సూరెన్స్, ఆరోగ్యకార్డులు ఇవ్వాలని కోరారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 2వవార్డుకు చెందిన పలువురు పెద్దలు ఎమ్మెల్యేతో సమావేశమై వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఇటీవల మున్సిపాలిటీకి మంజూరైన రూ.10కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. బీసీలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.1లక్ష సహాయం ప్రతీ రజక కుటుంబానికి అందేవిధంగా చూడాలని సంఘం ఖేడ్ నియోజకవర్గ బాధ్యులు మాణయ్య, తదితర నాయకులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

కార్గిల్ వీరుల త్యాగాలు చిరస్మరణీయం



పటాన్‌చెరు టౌన్: చిన్నారులతో ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు

పటాన్‌చెరు టౌన్: కార్గిల్ యుద్ధ భూమిలో నేలకొరిగిన అమర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత నీలం మధు ముదిరాజ్ తెలిపారు. బుధవారం కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా సైనికులను స్మరిస్తూ వడ్డే ఓబన్న యువజన సంఘం ఆధ్వర్యంలో ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు అమీన్‌పూర్‌లోని మహిమ మినిస్ట్రీస్ అనాథ ఆశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వడ్డే ఓబన్న యూత్ అధ్యక్షుడు పరుశురాం, ఉపాధ్యక్షుడు రవి, ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

కార్గిల్ వీరులకు ఘన నివాళి

జహీరాబాద్ టౌన్: కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పట్టణ సమీపంలో బీదర్ చౌరాస్తాలో అమర్ జవాన్ స్తూపం వద్ద అమర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు నిర్వాణయ్య, బీఆర్‌ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్, బరూర్ దత్తాత్రి, బీఎస్పీ నాయకులు సిద్దురావణ్, వెంకట్, న్యాయవాది గోపాల్, ముదిరాజ్ సంఘం నాయకులు కొండపురం నర్సింహులు, వినోద్, సంతోష్, కృష్ణ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలోని ఐబీ వద్ద..

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డి పట్టణంలోని ఐబీ వద్ద మాజీ సైనిక్ బోర్డు వెల్ఫేర్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్‌సీసీ విద్యార్థులు సుబేదార్, సుబేదార్ గురు, వటపత్ర సాయి, దశరథ్, నాయకులు పాల్గొన్నారు.

తారా డిగ్రీ కళాశాలలో..

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీతో పాటు అర్థశాస్త్ర విభాగంలో కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి జగదీశ్వర్, సిద్దులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై అవగాహన

కోహీర్(జహీరాబాద్): ఎన్నికల కమీషన్ ఆదేశం మేరకు బుధవారం కోహీర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఓటరు జాబితాపై డిప్యూటీ తహసీల్దార్ సురేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓల వద్ద అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితాలో తమ కుటుంబ సభ్యుల పేర్లను సరిచూసుకోవాలన్నారు. అవసమైన మార్పులు సంబంధిత ఫారాలలో పూర్తి చేసి నిర్ణీత గడువులోపు బీఎల్‌ఓలకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణ అధికారి లక్ష్మణాచారి, బీఎల్‌ఓలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తనిఖీ

ఝరాసంగం(జహీరాబాద్): రెండో రోజు సర్వేక్షణ్ కేంద్ర బృందం పర్యటించారు. బుధవారం సిద్దాపూర్ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడు గుంత, చెత్త సేకరణ, డంపింగ్ యార్డు, మురికి కాలువలను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యురాలు మౌనిక, ఎంపీడీవో సుజాత, ఎంపీఓ లక్ష్మయ్య పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న యువకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రిలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఏటిగడ్డ సంగం గ్రామ యువకులు మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ యువకులను సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ డోనార్స్ క్లబ్ అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతిఒక్కరూ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన ఫిరంగి అనిల్, జయవర్ధన్, మల్లేశం, అనిల్, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బంది రాజు, విజయ్, సామాజిక కార్యకర్త వేణుగోపాల్ పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలతో రక్తదాతలు

రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి



ఛత్రపతి సాహు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహుఅని బీఎస్పీ నియోజకవర్గం ఇన్‌చార్జి సిద్దురావణ్ అన్నారు. పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఛత్రపతి సాహు రిజర్వేషన్లు ప్రకటించిన రోజును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి సాహు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిద్దురావణ్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని కొల్లాపూర్ సంస్థానంలో బహుజనుల వెనుకబాటును చూసి ఛత్రపతి సాహు మొట్టమొదటిసారి రిజర్వేషన్లను ప్రకటించారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని వాపోయారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం పరితపించిన ఛత్రపతి సాహు కృషి మరువలేనిదని కొనియాడారు. వెనుకబడిన వర్గాలకు ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాబురావు, రాజు, ప్రదీప్, యాదగిరి, మోజెస్ బన్నీ, అరుణ్, గోపాల్ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై అవగాహన



పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న కీర్తికృష్ణ

జోగిపేట(అందోల్): ఉద్యాన పంటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలని ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి కీర్తి కృష్ణ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ ప్రతిష్టాత్మకమైన పథకాలను రూపొందించిందన్నారు. ఇందులో మొదటిది ఆయిల్‌పామ్ సాగు, రెండోది పండ్లతోటల పెంపకం అన్నారు. కార్యక్రమంలో ఆందోల్ ఎంపీపీ బాలయ్య, ఎంపీడీఓ సత్యనారాయణ, ఏఓ విజయరత్న పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): ఆయిల్‌పామ్, పండ్ల తోటల పెంపకానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం ఉద్యానవన శాఖ అధికారి శైలజ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకొని అధిక లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

జహీరాబాద్: ఆయిల్‌పామ్ సాగుపై బుధవారం రంజోల్ గ్రామ రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తే అధిక లాభాలు ఉంటాయని ఉద్యానన, వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి ఎంఎ సత్తార్, జహీరాబాద్ అధికారి అనూషరెడ్డి, ఏఈఓ ప్రదీప్‌కుమార్, రైతులు నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

కేంద్ర మంత్రితో బీజేపీ నేతల భేటీ

నారాయణఖేడ్: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలోని ఆమె కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు బండి సంజయ్, ఖేడ్‌కు చెందిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సర్కార్ అప్పుల పాలు చేసిందని ఆమెకు వివరించారు. అనంతరం ఆర్థికశాఖ సహాయమంత్రి భగవత్ కరాడ్, మహారాష్ట్రలోని షోలాపూర్ ఎంపీ జైసిద్ధేశ్వర్ స్వామిజీలతో సమావేశమయ్యారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఝరాసంగం(జహీరాబాద్): పంట పొలాల వద్ద రైతులు విద్యుత్ వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో రైతులకు జాగ్రత్తలను, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యవసాయ మోటార్లను ఆన్ చేయకూడదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏదైనా సమస్య ఉంటే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వర్షాకాలంలో రైతులు అజాగ్రత్త వహిస్తే ప్రాణాలకు ముప్పు ఉంటుందన్నారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి ఎల్‌సీ తీసుకొని మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ మల్లేశం, కానిస్టేబుల్ కృష్ణ, నాయకులు కృష్ణ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కొండాపూర్(సంగారెడ్డి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ అన్నారు. బుధవారం కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రత్నప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ సహకారంతో 800 పైగా వివిధ రకాల పండ్ల మొక్కలు నాటినట్టు తెలిపారు. మొక్కల పెంపకంతో కాలుష్యాన్ని అరకట్టవచ్చాన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో తారా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సీఐకి సన్మానం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ టౌన్ సీఐ రాజును రాష్ట్రీయ బసవదళ్ నాయకులు బుధవారం సన్మానించారు. జహీరాబాద్ టౌన్ సీఐగా ఉన్న భూపతి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో రాజు బదిలీపై వచ్చారు.

◆ శానిటైజర్ కిట్లు పంపిణీ

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని సిరిపురం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో బుధవారం శానిటేషన్ కిట్లను సర్పంచ్ విజయలక్ష్మి నరేందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

◆ వైద్య పరీక్షల గది ప్రారంభం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఎన్‌సీడీ నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్(దీర్ఘకాలిక వ్యాధులు) వైద్య పరీక్షల గదిని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ ప్రారంభించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వసుంధర, అదనపు సూపరింటెండెంట్ శ్రీనివాస్‌యాదవ్, ఆర్‌ఎంఓ డాక్టర్ ప్రవీణ పాల్గొన్నారు.

◆ తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జిన్నారం(పటాన్‌చెరు): ప్రతి ఇంటికి తాగునీటిని అందిండమే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, నాయకులు వెంకటయ్య, బాలయ్య, నాగరాజు పాల్గొన్నారు.

◆ చెరువు కట్ట పరిశీలన

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గుమ్మడిదల గ్రామంలోని ఎర్రచెరువు కట్టను బుధవారం జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, ఉపసర్పంచ్ మొగులయ్య, వార్డుసభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రచెరువు కట్ట బలంగానే ఉందని, రైతులు ఆందోళన చెందవద్దన్నారు.

◆ విద్యుత్ స్తంభాలను తరలించాలి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను వేరొక చోటుకు తరలించాలని కార్పొరేటర్ పుష్పనగేష్ అధికారులను కోరారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డును ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఏఈ సంజవరావు తదితరులు ఉన్నారు. అనంతరం పట్టణంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించాలని కార్పొరేటర్ పుష్పనగేష్ ఉప తహశీల్దార్ విశ్వేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు.

◆ రాజును అభినందించిన రైల్వే అధికారులు

జిన్నారం(పటాన్‌చెరు): ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలు అగ్నిప్రమాదం సమయంలో పలువురిని రక్షించిన సిగుల్ల రాజును రైల్వే అధికారులు బుధవారం అభినందించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయానికి రాజును తీసుకెళ్లి ప్రమాదం జరిగిన తీరు, తదితర విషయాలను రాజుకు అడిగి తెలుసుకున్నారు.

◆ మఠం భిక్షపతికి సన్మానం

జహీరాబాద్ టౌన్: ఇటీవల తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన మఠం భిక్షపతిని బుధవారం జహీరాబాద్ వీరశైవ జంగమ సమాజం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బర్దిపూర్ ఆశ్రమ బావిపీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వర్, రంజోల్ మఠాధిపతి రాచయ్యస్వామి, వీరశైవ జంగమ సమాజం జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు మఠం శ్రీనివాస్ స్వామి, ప్రధాన కార్యదర్శి మడపతి శరణయ్యస్వామి, యువజన అధ్యక్షుడు వీరేష్ మఠపతి పాల్గొన్నారు.

◆ ప్రశాంతమైన జీవితం గడపాలి

కోహీర్(జహీరాబాద్): శాంతియుత వాతావరణంలో ప్రజలు ప్రశాంతమై జీవితాన్ని గడపాలని ఎస్‌ఐ సురేష్ అన్నారు. మండలంలోని పీచేర్యాగడి తండాలో బుధవారం సాయంత్రం గ్రామ ప్రజలతో మాట్లాడారు. చట్టవిరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవికిరణ్, సర్పంచ్ తారాబాయి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

◆ అందోల్ పెద్ద చెరువు పరిశీలన

వట్‌పల్లి(అందోల్): అందోల్ జోగిపేట పురపాలక సంఘం పరిధిలోని పెద్ద చెరువును బుధవారం అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి, ఇరిగేషన్ ఏఈ మజార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా చెరువు పూర్తిగా నిండుకున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

◆ నూతన భవనం నిర్మాణం చేపట్టాలి

హత్నూర (సంగారెడ్డి): మండల పరిధిలోని దౌల్తాబాద్ బీసీ హాస్టల్ శిథిలావస్థలో చేరుకుందని, వెంటనే నూతన భవన నిర్మాణం చేపట్టాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మహేశ్ డిమాండ్ చేశారు. బుధవారం బీసీ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం మహేశ్ మాట్లాడుతూ గురుకుల, కేజీబీవీ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ టౌన్ కార్యదర్శి సంతోశ్, అధ్యక్షుడు లక్ష్మణ్, విద్యార్థి సంఘాల నాయకులు అక్షయ్ కుమార్, శ్రీకాంత్, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

◆ రోడ్డుకు మరమ్మతులు

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని నల్తూర్ గ్రామం రోడ్డు వర్షాల కారణంగా కుంగిపోయింది. దీంతో మండల అధికారులు స్పందించి బుధవారం రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, ఆర్‌అండ్‌బీ ఏఈఈ రామరాజు, సర్పంచ్ జనార్థన్ పాల్గొన్నారు.

◆ హుండీ ఆదాయం రూ.16.30లక్షలు

జిన్నారం(పటాన్‌చెరు): భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ హుండీ ఆదాయాన్ని బుధవారం దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఈఓ శశిధర్, సిబ్బంది సోమయ్యల ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ హుండీ ఆదాయం రూ.16.30లక్షలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వేణు, రాంపప్రసాద్, చక్రపాణి పాల్గొన్నారు.